# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 340 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 28-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.


## రాహుల్ వెన్నంటి

# నడుస్తున్నాం



రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

- ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధం
- నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర
- కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందీ
- బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాట
- ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి

ఇండోర్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. -మిగతా 2 లో





## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ

# యువత కీలక భూమిక

- వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం
- ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ,
ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను -మిగతా 2 లో



## అమెరికాలో అక్రమ

# వలసదారుల వేట

- గురుద్వారాల్లోనూ భారీగా తనిఖీలు
- ట్రంప్ నిర్ణయంపై సిక్కుల ఆందోళన

వాషింగ్టన్,
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికాలో అక్రమంగా ఉన్న వారిని బలవంతంగా అమెరికా నుంచి బహిష్కరిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఆదేశాలతో అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీలోని గురుద్వారాలలో -మిగతా 2 లో

## కేంద్ర పథకాల పేర్లు

# మార్చితే ఊరుకోం

మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి
- మీడియాతో మాట్లాడుతూ బండిసంజయ్

హైదరాబాద్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం -మిగతా 2 లో





## కాంగ్రెస్ పార్టీపేదల పక్షాన

# నిలుస్తుంది

- మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్

ఇండోర్,
కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. -మిగతా 2 లో



# తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

- ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- 6,15,677 మంది అర్హులకు లబ్ధి
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల

హైదరాబాద్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. -మిగతా 2 లో



## ప్రయాగ్ రాజ్‌లో

# అమిత్‌షా

- స్వాగతం పలికిన సీఎం యోగి తదితరులు
- కుంభమేళాలలో స్నానమాచరించిన అమిత్ షా

ప్రయాగ్‌రాజ్
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం -మిగతా 2 లో

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట




- బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం
- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ

న్యూఢిల్లీ,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. -మిగతా 2 లో

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

- హామీల అమలుకు జెఎసి సమ్మె నోటీసు

హైదరాబాద్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీల అమలు, సీసీఎస్, -మిగతా 2 లో



# రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం

(మొదటి తరువాయి)

ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం

(మొదటి తరువాయి)

లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

(మొదటి తరువాయి)

రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. 'ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. 'ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. 'ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్ర్యం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

(మొదటి తరువాయి)

అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఞసతి అరజీతిబిజీనాజీ: విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బంద్ది ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు పక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది.

## సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట

మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడించింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది..అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరపు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది.

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

(మొదటి తరువాయి)

తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యువత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## అమెరికాలో అక్రమ వలసదారుల వేట

(మొదటి తరువాయి)

అక్రమ వలసదారుల్ని వేటాడుతున్నారు. అయితే, ఈ చర్యల్ని అనేక సిక్కు సంస్థలు విమర్శిస్తున్నాయి. ఇది తమ మతపరమైన స్థలాల పవిత్రతకు ముప్పుగా భావిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని గురుద్వారాలను సిక్కు వేర్పాటువాదులు, పత్రాలు లేని వలసదారులు సమావేశ స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొద్దిసేపటికే వలసదారులపై చర్యలు మొదలయ్యాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎఅఇ) మరియు కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) అమలుపై బిడెన్ పరిపాలన మార్గదర్శకాలను రద్దు చేస్తూ, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాత్కాలిక కార్యదర్శి బెంజమిన్ హాఫ్‌మన్ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. బైడెన్ హయాంలో గురుద్వారాల వంటి ప్రార్థనా స్థలాల్లో, సున్నితమైన ప్రాంతాల్లో ఇలాంటి చర్యల్ని పరిమితం చేసింది. ఇప్పుడు ట్రంప్ అధికారంలోకి రావడంతో గురుద్వారాలను కూడా అధికారులు వదిలిపెట్టకుండా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యలు ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడానికి, యూఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించిన హత్యలు, రేపిస్టులను పట్టుకోవడానికి అవకాశం ఇస్తుందని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. అరెస్టులను నివారించడానికి నేరస్తులు ఇకపై అమెరికాలోని పాఠశాలలు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో దాక్కోలేరని చెప్పింది. ఈ పరిణామాలపై సిక్కు అమెరికన్ లీగల్ డిఫెన్స్ అండ్ ఎడ్యుకేషన్ విధాన మార్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యలతో గురుద్వారాలను తనిఖీ చేయడంపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. గురుద్వారాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా, సమాజానికి సాయం చేస్తున్నాయని చెప్పారు. ప్రార్థనా స్థలాలతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు మరియు సామాజిక సేవా ప్రదాతలు వంటి ప్రాంతాలకు రక్షణను తొలగించిన విధాన మార్పును సిక్కు కూటమి కూడా విమర్శించింది.

## ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

(మొదటి తరువాయి)

చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. పుణ్యస్నానం కోసం ప్రత్యేక విమానంలో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న అమిత్ షాకు సిఎంయోగి ఆదిత్యనాథ్, ఆయన మంత్రిర్గ సహచరులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బిజెపి నేతలు కూడా అమిత్ షాను స్వాగతించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు. ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు(అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్


(మొదటి తరువాయి)

పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. ' మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారు.' అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు
బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలుగు పంచాంగం 28/1/2025,మంగళవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:07
తిథి:
కృష్ణ పక్ష చతుర్దశి
ప్రారంభం: జనవరి 28 ఉదయం 2:10
ముగింపు: జనవరి 29 ఉదయం 4:45
నక్షత్రం:
హస్త
ప్రారంభం: జనవరి 27 ఉదయం 2:32
ముగింపు: జనవరి 28 ఉదయం 5:15
చిత్త
ప్రారంభం: జనవరి 28 ఉదయం 5:15
ముగింపు: జనవరి 29 ఉదయం 7:45
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:40 నుండి 2:20 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 3:05 నుండి 4:27 వరకు
యమగండం: ఉదయం 9:35 నుండి 10:57 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:45 నుండి 9:30 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 8:10 నుండి 9:55 వరకు
పండితుల సూచన:
మంగళవారం హనుమంతుడిని పూజించడం శక్తి, ఆరోగ్యం, మరియు సంతోషాన్ని కలిగిస్తుంది.

# రీజనల్ రింగ్ రోడ్ చుట్టూ రైల్వే లైన్ కూడా !




హైదరాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) రీజనల్ రింగ్ రోడ్‌తో హైదరాబాద్‌ను మరింతగా విస్తరించాలన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఆలోచన చేస్తోంది. ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. కేంద్రమంత్రి ఆర్‌ఆర్‌ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును సైతం చేపడితే ఒకే సమయంలో వేగంగా పనులు పూర్తవుతాయని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. రీజినల్ రింగు రోడ్డు, రీజినల్ రింగ్ రైలుతో తెలంగాణ రాష్ట్రం 60 శాతం పట్టణీకరణ జరుగుతుందని అది గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 200 కిలోమీటర్ల పరిధిలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అంచనా వేస్తున్నారు. రీజినల్ రింగ్ రైల్వే లైను ఏర్పాటైతే తెలంగాణకు ఆటోమొబైల్, ఈవీ వాహన తయారీ పరిశ్రమలు భారీగా వచ్చే అవకాశం ఉంది. ఈ మార్గంపై సర్వే చేపట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇప్పటికే ఆదేశించారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. , డీపీఆర్ రూపకల్పనతో పాటు స్థల నిర్ధారణ తుది సర్వే చేయడానికి రైల్వే శాఖ 13.95 కోట్లను కేటాయించింది. మొత్తం 340 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకుంటున్న ఆర్‌ఆర్‌ఆర్ పరిసరాల్లో భూముల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇక ఇప్పుడు ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనతో రియల్ ఎస్టేట్ మంరింతగా పుంజుకుంటుందని రియాల్టీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## విద్యార్థికి మృతికి కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి

-విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి
-ప్రజా, విద్యార్థిసంఘాలు



గోపాల్ పేట, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్): గోపాల్పేట మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ నందు ఏదుట్ల గ్రామానికి చెందిన భరత్ అనే విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్ ను సస్పెండ్ చేసి తక్షణమే అరెస్టు చేయాలని. డిమాండ్ చేస్తూ ఎంసిఎచ్ హాస్పిటల్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు పిడిఎస్యు టిఆర్ఎస్వి యువజన సంఘం డివైఎఫ్ఐ మహిళా సంఘం ఐద్వా కెవిపిఎస్ ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మృతి కి కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యత కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులు పర్యవేక్షించాలని పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతున్నాయని వారు విమర్శించారు. ఆర్డీవో సంఘటన స్థలానికి వచ్చి హామీ మేరకు రాస్తారోకో ను విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోపాలకృష్ణ.రమేష్.గణేష్. పవన్. ఆది. చంద్రశేఖర్ భగత్. మహేష్ కవిత రేణుక. బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి పార్థివదేహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు



వనపర్తి, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆదివారం రాత్రి గుండెనొప్పితో హఠాన్మరణం చెందిన శ్రీ రంగపురం బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గొడుగు వెంకటస్వామి పార్థివ దేహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ భారతీయ జనతా పార్టీ ఒక కరడు కట్టిన కాషాయ సైనికుని కోల్పోయిందని వెంకటస్వామి మరణం మీ కుటుంబానికి బిజెపి పార్టీకి తీర్చలేని లోటు అని మీ కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. వెంకటస్వామి కి నివాళులు అర్పించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి కుమారస్వామి సీతారాములు వెంకటేశ్వర్ రెడ్డి వేమారెడ్డి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, రాజశేఖర్ గౌడ్, కదిరే మధు బాలరాజు రాఘవేందర్ గౌడ్ విష్ణువర్ధన్ బుచ్చిబాబు గౌడ్ చాణక్య తదితరులు ఉన్నారు.

## నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరిస్తాం

ప్రజావాణికి 67 ఫిర్యాదులు ,కలెక్టర్ సురభి



వనపర్తి, జనవరి 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్) : సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 67 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశామని,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు గాగ్వార్, వెంకటేశ్వర్లతో కలిసి ఆయన ఫిర్యాదులను స్వీకరించారు.

## మాజీ జెడ్పీటీసీ కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



పానగల్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) : పానగల్ మాజీ జె.పి.టి.సి భాగ్యలక్ష్మి చంద్రశేఖర్ నాయక్ వదిన లక్ష్మీబాయి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారం తండాలో వారి స్వగృహానికి వెళ్ళి భర్త నానునాయకు కుమారులు మహేందర్ నాయక్,రవి నాయక్ ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు జయన్న కుటుంబసభ్యులకు మాజీ మంత్రిశుభాకాంక్షలు



గోపాల్ పేట, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) : గోపాల్ పేట సీనియర్ జర్నలిస్టు జయరాం.శారద జయన్నా ల కుమారుడు నిఖిల్ యాదవ్ వివాహం లక్ష్మీసిందుతో జరిగింది. జయరామ్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డివెంట బాలరాజు, వడ్డే.గోపాల్,రాజేష్ గౌడ్,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మేడిగడ్డ తాండలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



అమనగల్లు, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ 5వ వార్డులో ఎస్.డి.ఎఫ్ నిధులతో 5 లక్షల రూపాయల మంజూరు పొందిన సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభమైంది. ఈ రోడ్డు వాటర్ ట్యాంక్ నుంచి నారాయణ ఇంటి వరకు నిర్మించబడుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ రాథోడ్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినోద్, ఏ.ఈ అభిషేక్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, విజయ్ రాథోడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కసిరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చుకుంటూ ఉన్నారని, మేడిగడ్డ తాండ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డీలర్ కృష్ణ, రాంజ్య నాయక్, మల్లేష్, మల్ల, కిషన్, హరిలాల్, రఘు, కళ్యాణ్, సిద్దు, నరేష్, రవీందర్, శ్యామ్ సింగ్, లాలు, మురళి, మాల్యా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ఒక గొప్ప ధార్మిక కార్యక్రమం: లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి



కడ్తాల్, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్): “అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్నదానానికి మించిన ధార్మిక కార్యక్రమం ఏదీ లేదని” లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన కడ్తాల్ లోని లయన్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా, పి.డి.జి. లయన్ జి చెన్న కిషన్ రెడ్డి వారి మాతృమూర్తి గంగాపురం సుశీలమ్మ గారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ తరఫున కడ్తాల్ గ్రామ బస్సు స్టాండ్ వద్ద ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ సభ్యులందరూ వారి వారి కుటుంబ సభ్యుల జన్మదిన మరియు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ మీల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు.

క్లబ్ పి.ఆర్.ఓ పాషా మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో దాదాపు 350 మందికి అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మహేష్, జిల్లా కేబినెట్ అదనపు కార్యదర్శి తాళ్ళ అంజయ్య, గంప శ్రీనివాస్, బిచ్యానాయక్, వెంకటేష్, జహంగీర్ ఆలీ, దూదె రాజేందర్, లక్ష్మయ్య, కుమార్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను,క్రీడాకారుల ప్రోత్సాహమేలక్ష్యంగా పెట్టుకొని పెబ్బేర్ క్రీడామైదానం రూపొందించడం జరిగింది

-ప్రతి సంవత్సరం ఆటలను,క్రీడాకారులను పెంచుకునే దిశగా కృషిచేస్తున్న నిర్వాహకులకు అభినందనలు

-పెబ్బేరు ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పెబ్బేరు పట్టణంలో చౌడేశ్వరి చౌడేశ్వరి జాతర సందర్భంగా పట్టణ స్టేడియంలో నిర్వహిస్తున్న పి.పి.ఎల్.క్రికెట్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగామాజీ మంత్రిపాల్గొని రిషి రైడర్స్, మన్నెం రైడర్స్ మధ్య జరిగే క్రికెట్ తను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. గత 16సంవత్సరాలుగా హనుమాన్ యూత్,ఆజాద్ యూత్ ఆధ్వర్యములో ప్రజలు,యువత,క్రీడాకారుల మధ్య సఖ్యత,ఐక్యతకు శ్రీకారం చుడుతున్నారు అని వారిని అయన అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను క్రీడాకారులను తయారు చేయాలన్న దీర్ఘకాలిక లక్ష్యంతో ఆనాటి సి.ఎం కె.సి.ఆర్ ని ఒప్పించి ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న 10ఎకరాల విలువైన భూమిని మున్సిపల్ పాలకవర్గం అభ్యర్థన మేరకు క్రీడా స్టేడియంకు కేటాయించడం జరిగిందని నిరంజన్ రెడ్డి అన్నారు. మౌలిక వసతుల కోసం 10కోట్లు మంజూరు చేయడం జరిగిందని వాటిని నేటి పాలకులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,మండల పట్టణ అధ్యక్షులు వనంరాములు, దిలీప్ రెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ శ్యామల,సింగిల్ విండో ఛైర్మెన్ జగన్నాథం నాయుడు,చిన్న ఎల్లారెడ్డి, మేకల.ఎల్లయ్య,మజీద్, వడ్డే రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్లు కనిపెట్టండి

పట్టణ సమస్యలపై, మున్సిపాలిటీ అవినీతిపై దర్యాప్తు చేయండి



**వనపర్తి , జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఐదు సంవత్సరాలలో జరిగిన అవినీతి ప్రస్తుతం జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్లు కనిపెట్టాలని సోమవారం ప్రజావాణి లో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అఖిలపక్ష బృందంతో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన వెంట కొత్త గొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, సూగురు రాజ్ కుమార్, శరత్ చంద్ర, వెంకటేష్ తదితరులు వున్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్



**హైదరాబాద్,జనవరి 27( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

-స్వర్ణశిల్పిగోపినాథ్




**వనపర్తి, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బంగారు ధరలు తగ్గినట్టే తగ్గి మళ్లీ బంగారు ధర పెరుగుతుందని వనపర్తి పట్టణంలోని స్వర్ణశిల్పిఅయిన గోపీనాథ్ జ్యువెలరీ వ్యాపారి గోపీనాథ్ సోమవారం ఆంధ్రప్రభ తో అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు అనుగుణంగా బంగారం ధరలు.. ప్రస్తుత ధర 83000... ఈ సంవత్సరం 80 వేల నుంచి 90 వేల మధ్యన బంగారం ధర ఉండవచ్చు అని ఆయన అన్నారు.ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక వాణిజ్య యుద్ధంసంభవిస్తుందనే ఆందోళన వ్యక్తమౌతోందని వివిధ దేశాల ఉత్పత్తులపై విధిస్తున్న సుంకం, ఆంక్షల నేపథ్యంలో దీంతోపాటు డాలర్ విలువ పెరగడం కూడా ఒక కారణం అయి ఉండవచ్చని ఈ కారణాల వల్ల ఇన్వెస్టర్లు తమ డబ్బును సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావించే బంగారం వైపు తరలిస్తున్నారు. ఫలితంగా బంగారం ధర భారీగా పెరగడం ప్రారంభించిందని గోపీనాథ్ జువెలరీ వ్యాపారి తెలిపారు.

# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో ఉద్రిక్తత





-వేరుశనగ మద్దతు ధర విషయమై అధికారుల పై రైతుల ఆగ్రహం

**అచ్చంపేట, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట జాతీయ వ్యవసాయ మార్కెట్లో వేరుశనగ ధరలు తగ్గడం వల్ల రైతులు కన్నెర్ర చేశారు. వేరుశనగ ధరలు గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ అధికారులు, కమిషన్ దారులు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ కమిటీ సెక్రెటరీ నరసింహులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత భర్త మల్లేష్ పై రైతులు దాడి చేయడంతో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. గత మూడు రోజుల క్రితం వేరుశనగ పంటకు మద్దతు ధర 7,000 పైగా ఉండగా, సోమవారం ఒక్కసారిగా ధర రూ.4,000 నుండి రూ.6,000కు తగ్గిపోయిందని రైతులు ఆరోపించారు. రైతులు చెప్పిన వివరాల ప్రకారం, వేరుశనగ విత్తనాల క్వింటాలకు రూ.14,000 పెట్టుబడి పెట్టి, పండించిన పంటకు మాత్రం రూ.4,000, రూ.5,000 ధర కేటాయించడంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మార్కెట్ అధికారులకు మరియు రైతులకు మధ్య వాగ్వివాదం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత భర్త మల్లేష్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. రైతులు మార్కెట్ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎస్సై రమేష్ చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్ కొనుగోలు నిలిచిపోయాయి. ఎస్సై రమేష్ రైతులకు చిన్న చిన్న ఆవేశాలకు పోయి నష్టం చేసుకోవద్దని సూచించారు.

# షాద్ నగర్ లో నేడు కరెంటు కోతలు



**షాద్ నగర్, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ సబ్ స్టేషన్ వద్ద మరమ్మతులు మరియు చెట్ల నరికివేత పనులు జరగనుండడంతో షాద్ నగర్ పట్టణంలో మరియు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ప్రకటన ప్రకారం, మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది అని షాద్ నగర్ లోని అన్ని కాలనీలు, ఫరూక్ నగర్, నాగులపల్లి, రాసుమల్లగూడెం, సోలిపూర్, సాయిబాలాజీ టౌన్ షిప్ గ్రామాలు ఈ ప్రభావానికి గురవుతాయి. వినియోగదారులందరు సహకరించాలని షాద్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

# అచ్చంపేటలో మల్లేశ్ పై దాడి ముమ్మాటికీ బిఆర్ఎస్ కుట్రే

**అచ్చంపేట, జనవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత భర్త మల్లేశ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఈ దాడి వెనుక బీఆర్ఎస్ పార్టీ నాయకులు గువ్వల బాలరాజ్ రైతుల ముసుగులో దాడి చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన రౌడీయిజాన్ని అచ్చంపేటలో ప్రదర్శిస్తున్నారని, ఇలాంటి దాడులు కొనసాగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వంశీకృష్ణ హెచ్చరించారు. "నిజంగా రైతులకు గిట్టుబాటు ధర లేకపోతే న్యాయపరంగా నిరసన తెలిపే హక్కు ఉంటుంది. వ్యవసాయం మంత్రి దాడి సంఘటన వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందిస్తూ ఇలాంటి బీఆర్ఎస్ పార్టీ దాడులకు భయపడే లేదని" ఆయన వివరించారు. దాడి చేసిన వాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, పోలీస్ శాఖను ఆదేశించామని వంశీకృష్ణ తెలిపారు. "ఇలాంటి దాడులకు భయపడేది లేదని" ఆయన స్పష్టం చేశారు.

# లోక కళ్యాణం కొరకై రుద్ర సహిత శత చండీయాగం

**-శ్రీకాంతగిరి శ్రీమాతా క్షేత్రంలో రుద్ర సహిత శత చండీయాగ మహెూత్సవం**

**-పాల్గొన్న మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**-శత చండీయాగంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి దంపతులు**



**షాద్ నగర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పూర్వకాలము నుంచి మన భారత దేశం యజ్ఞ యాగాదులకు పుట్టినిల్లు లాంటిది. ప్రజల శ్రేయస్సు కోరి, ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధి చేయడానికి రాజులు మహారాజులు ఎందరో ఎన్నో రకాల యజ్ఞాలు యాగాలు చేసినట్టు మనం పురాతన గాథల్లో చదువుతూనే ఉన్నాం. ప్రజలు పీడిత పరిస్థితులలో ఉన్నప్పుడు, ప్రజా సంక్షేమం సరిగ్గా లేనప్పుడు, ప్రజలు బాధావస్థలలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఆ భగవంతున్ని తృప్తి పరచడం కోసం యజ్ఞ యాగాది క్రతువులు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య చేయడం మన భారతీయ సంస్కృతి. ఇంతకుముందు కూడా చూస్తే తెలంగాణ పోరాటం చేసి తెలంగాణను సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రాష్ట్ర ప్రజలందరి అభ్యున్నతి కోసం ఇలాంటి యాగాలే చేశారు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. అలాగే రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మండలం, దాసర్లపల్లి గ్రామం శ్రీకాంతగిరి శ్రీమాతాక్షేత్రంలో శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహెూత్సవం 108 గుండాలతో నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చుతూ ప్రజల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, ఎక్కడ దేవాలయాలు నిర్మించిన తన వంతుగా భారీ విరాళాలు ప్రకటిస్తూ ప్రజల మనిషిగా పేరు ఉన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సతీ సమేతంగా రుద్ర సహిత శత చండీయాగం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరితోపాటు, నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సుఖశాంతులతో ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ యాగ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కల్వకుర్తి పట్టణంలో త్వరలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు



**కల్వకుర్తి, జనవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
కల్వకుర్తి పట్టణకేంద్రంలో త్వరలోనే టాస్క్- నైపుణ్య శిక్షణ కేంద్రం తో పాటు, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐక్యత నైపుణ్య శిక్షణా కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్- ప్రధాన కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నైపుణ్య శిక్షణ కేంద్రానికి సంబంధించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కల్వకుర్తి విద్యావేత్తలు మరియు లెక్చరర్లు బృందంతో మాట్లాడారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, అతి త్వరలో కల్వకుర్తి పట్టణకేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మారుమూల గ్రామీణ ప్రాంత ప్రతిభ గల యువతకు టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐక్యత నైపుణ్య శిక్షణా కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నైపుణ్య సెన్సస్ కార్యక్రమం ద్వారా గ్రామాలలో ఉన్న యువతీయువకులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి శిక్షణ తరగతులు, గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు మరియు నిరక్షరాస్య యువత కోసం ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. వచ్చే 15 సంవత్సరాలలో కల్వకుర్తి యువత భవిష్యత్ మార్పే లక్ష్యంగా ఐక్యత నైపుణ్య శిక్షణా కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు మరియు లెక్చరర్లు మాట్లాడుతూ, నైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటుతో మారుమూల ప్రాంత ప్రతిభ గల యువత భవిష్యత్ ఒక వరం అవుతుందని, టాస్క్- ప్రధాన కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యావేత్తలు రౌండ్ టేబుల్ సమావేశంలో సలహాలు, సూచనలు తీసుకుంటూ, మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ బృంద సభ్యులు, కల్వకుర్తి విద్యావేత్తలు, లెక్చరర్లు, పాత్రికేయ మిత్రులు, స్థానిక యువకులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## ప్రొఫెసర్ హరగోపాల్ ను సన్మానించిన విజ్ఞాన్ డిగ్రీ కళాశాల యజమాన్యం



**మొగలిగిద్ద, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ హరగోపాల్ ఆయన సతీమణి ప్రొఫెసర్ వనమాల తదితరులను విజ్ఞాన్ డిగ్రీ కళాశాల యాజమాన్యం సన్మానించింది. విద్యార్థి డిగ్రీ కళాశాల యాజమాన్యం భవాని శంకర్, విశ్వనాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నిజ లింగం తదితరులు శాలువాలతో వారిని సన్మానించారు. మొగలిగిద్ద 150 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకకు సంబంధించి కళాశాల ఆవరణలో ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు స్థానిక మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాలలో మొలిగిగిద్ద పూర్వ విద్యార్థి భవాని శంకర్ ఇంకా తదితరులు మొగిలిగిద్ద గ్రామ పెద్దలు ఇంకా పలువురు పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పెద్ద ఎత్తున వారిని సన్మానించారు..

# ఆమనగల్లు మున్సీపాలిటిలో కాంగ్రెస్ నాయకులకు బీజేపీ కౌంటర్

**-స్థాయికి మించి మాట్లాడొద్దు అని కండె హరిప్రసాద్ చురకలు**



ఆమనగల్లు, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆమనగల్లు మున్సీపాలిటిలో భవాని గార్డెన్ వద్ద జరిగిన సమావేశంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులకు కౌంటర్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "విమర్శించే ముందు నాయకులు తమ ఆత్మ విమర్శన చేసుకుని మాట్లాడితే మంచిది. తమ స్థాయిలను బట్టి మాట్లాడితే బాగుంటుంది కానీ స్థాయిని మించి మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. మీరు మాట్లాడినట్టు మేము మాట్లాడితే మీకు మాకు తేడా లేదు. మా బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే మీ ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన అడ్డుకొని తిరుగుతాము" అని హెచ్చరించారు.
మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గురించి మాట్లాడే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని, ఆచారి గారు ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి అని హరిప్రసాద్ అన్నారు. "మీరు బీజేపీ, టిడిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కొనసాగుతారు. మా నాయకుడు 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు" అని అన్నారు. హరిప్రసాద్ మాట్లాడుతూ, "జాతీయ బీసీ కమిషన్ సభ్యులుగా ఉన్నప్పుడు కల్వకుర్తి నియోజక వర్గం మొత్తంలో దాదాపు 35 వేల గ్యాస్ సిలిండర్లు ఇప్పించిన ఘనత మా నాయకుడిది. గౌడ సోదరులకు లైసెన్సులు ఇప్పించిన ఘనత మా నాయకుడిది. ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమ వీరుడు మా నాయకుడు" అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సీపాలిటి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు బీజేపీ పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను, మనగల్లు మండలం బీజెవైయమ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఫీలిం సెన్సార్ బోర్డు సభ్యులు రాంరెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్, గోరటి నరసింహా, శ్రీకాంత్ సింగ్, లక్ష్మణ్, సింగం శ్రీను, మేడిశెట్టి శ్రీధర్, పాషా, వడ్డే రాజు, జెనిగల గిరి, పత్య నాయక్, రవిరాథోడ్, పరేష్ యాదవ్, అశోక్ యాదవ్, శ్రీకాంత్ సింగ్, దశరథం, అనంద్, బాలు, రాజేందర్, జై, పాలాది శ్రీనుశ్రీనివాస్, యం శ్రీశేలం, రాఘవేందర్, కోప్పు వెంకటయ్య, నరసింహా యాదవ్, పర్వతలు యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే శాటిలైట్ నుంచి సెల్ఫోన్ కు సిగ్నల్స్ టెస్టింగ్



**హైదరాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో, ప్రకృతి విపత్తులు జరిగిన సమయాల్లో సెల్ఫోన్లకు సిగ్నల్స్ లభించవు. అలాంటి ఇబ్బందులకు ఇలాన్ మస్క్ స్టార్అంక్ పరిష్కారం చూపెట్టనుంది. ప్రపంచంలో ఏ మూలఉన్నా.. సెల్ఫోన్కు సిగ్నల్స్ అందించడానికి శాటిలైట్ నుంచి సెల్ఫోన్కు సిగ్నల్స్ అందేవిధంగా.. స్టార్అంక్ ఇంటర్నెట్ కనెక్షన్ బీటా టెస్టు నేడు ప్రారంభంకానుంది. ఇది సక్సెస్ అయితే ప్రపంచంలో ఎక్కడా నెట్వర్క్ సమస్య ఉండదని పలువురు చెబుతున్నారు.

# రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా నకరికంటి శ్రీనివాసులు



**వెల్దండ, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా నకరికంటి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా, వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుద్దటి కిష్టాలు, శివ, రాహుల్, నాయక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల మండలంలో కాటమయ్య రక్షణ కిట్ల శిక్షణ కార్యక్రమం

**మాడుగుల, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఆమనగల్లు పరిధిలోని మాడుగుల మండలంలో గౌడ కులస్తులకు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదం జరగకుండా తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను తయారు చేసింది. ఈ కిట్ల శిక్షణ కార్యక్రమం మడుగుల్ మండలంలో నిర్వహించబడుతుంది అని మంగళవారం ఉదయం 11 గంటలకు మడుగుల్ లో శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఇర్విన్ గ్రామంలో బుధవారం శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది అని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నుండి అధికారులు హాజరవుతారు అని చుట్టుపక్కల ఉన్న లైసెన్సు కాపీ మరియు ఆధార్ కార్డు కలిగిన గౌడ కులస్తులు ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణ పూర్తిచేసిన అనంతరం రక్షణ కిట్ల పంపిణీ అక్కడే జరుగుతుందని అధికారులు తెలిపారు.

# ఇర్విన్ లో అఖిలపక్ష ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



**నాగర్ కర్నూల్, జనవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఈ రోజు ఇర్విన్ గ్రామంలో మండలాన్ని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ పాటించడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం మండలాన్ని ప్రకటించి గెజిట్ విడుదల చేసినా ఇప్పటికీ మండలంగా ప్రకటించకపోవడంతో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.
ఈ బంద్ లో మాజీ జెడ్పిటిసి పాడాల రవితేజ, మాజీ ఎంపిటిసి కొప్పుల వెంకటయ్య, యువజన సంఘాల అధ్యక్షులు బొడ్డు శంకర్, యువజన నాయకులు కొప్పు శ్రీనివాస్, చారి హరీష్, గుండె శ్రీశైలం, మదాస్ వెంకటయ్య మరియు ఇర్విన్ గ్రామస్తులు పాల్గొన్నారు. నేతలు మండలాన్ని ఏర్పాటు చేయాలని ఆందోళన వ్యక్తం చేస్తూ బంద్ ను విజయవంతం చేశారు.

## ఉర్కొండ పేట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ఉర్కొండ, జనవరి 27 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేట శ్రీ ఆంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రేపు తెల్లవారుజామున మంగళవారం ఉదయం 4 గంటలకు రథోత్సవం నిర్వహించబడుతుంది. ఈ రథోత్సవంలో ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి పాల్గొననున్నారు. భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పుణ్యకార్యాన్ని సుసంపన్నం చేయాలని ఆయన కోరారు.

## రేపు అచ్చంపేట బంద్ కు దళిత సంఘాల పిలుపు

### -మల్లేష్ పై దాడికి ఖండన

**అచ్చంపేట, జనవరి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త అంతటి మల్లేష్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రేపు అచ్చంపేట వ్యాపార సముదాయాలు బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ సంఘటనను ఖండిస్తూ రేపు ఎమ్మార్పియస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట బంద్ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశిం, ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్, నాయకులు రాజు శెట్టి తెలిపారు. బంద్ కు పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాలు, అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.


# ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నారా చంద్రబాబు నాయుడు
- వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్య ప్రముఖులు



**(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ నారా లోకేష్ ని ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మానిఫెస్టో లో పెట్టాలని కోరగా ఆ నాడు లోకేష్,చంద్రబాబు నాయుడు ని అదే విధంగా పవన్ కళ్యాణ్ ని ఒప్పించి మానిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టడం జరిగింది. మానిఫెస్టో లో పెట్టడంతోపాటు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 'మాఘ శుద్ధ విదియ ' తిథి నాడు నిర్వహించాలని జీవో నెంబర్ 181 ని విడుదల చేసింది ఎన్డీయే ప్రభుత్వం. ఆర్యవైశ్య ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. నాడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నామని చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ఆధ్వర్యంలో వివిధ ఆర్యవైశ్య సంఘాల నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, అవోప మహిళా విభాగం అధ్యక్షురాలు ఆరవీటి నిర్మల,ఆర్యవైశ్య మహాసభ జనరల్ సెక్రటరీ సేగు షణ్ముఘం, విబిజి గ్రూప్ ఫౌండర్ ఎం.రాజు, ఆర్యవైశ్య సత్ర సముదాయం సెక్రటరీ గురు బ్రహ్మం మరికొందరు ఆర్యవైశ్య నాయకులు నంద్యాల నాగేందర్, పత్తి హిమబిందు, పల్లపోతు వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది. ఈనెల 31 వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పిలుపునిచ్చారు.

# సైనసైటిస్: కారణాలు, లక్షణాలు మరియు చికిత్స పద్ధతులు




**డాక్టర్.వాస సింధూజ ప్రత్యేక ఇంటర్వ్యూ**

**హైదరాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సైనసైటిస్ అనేది సైనస్లలో ఇన్ఫెక్షన్ లేదా వాపు కలిగే పరిస్థితి. ఇది విభిన్న రకాలుగా మరియు దశలుగా ఉంటుంది అని డాక్టర్.వాస సింధూజ తెలిపారు.

**సైనసైటిస్ యొక్క రకాలు:**
**ఫ్రంటల్ సైనసైటిస్:** నుదిటి ఎముకలో ఉన్న సైనస్ల వాపు.
**మాగ్జిలరీ సైనసైటిస్:** చెంప ఎముకలతో అనుసంధానమయ్యి ముక్కుకు ఇరువైపులా ఉన్న సైనస్ల వాపు.
**స్ఫెనాయిడ్ సైనసైటిస్:** ముక్కుకు వెనుక ఉన్న సైనస్ల వాపు.
**ఎథ్మాయిడ్ సైనసైటిస్:** కళ్ల మధ్య ముక్కుకు ఇరువైపులా ఉన్న సైనస్ల వాపు.

**సైనసైటిస్ యొక్క వర్గీకరణ:**
**అక్యూట్ సైనసైటిస్:** ఇది నాలుగు వారాల కంటే తక్కువ కాలం పాటు ఉంటుంది.
**సబాక్యూట్ సైనసైటిస్:** ఇది 4-12 వారాల వరకు ఉంటుంది.
**దీర్ఘకాలిక సైనసైటిస్:** ఇది 12 వారాల కంటే ఎక్కువ కాలం పాటు ఉంటుంది.



డాక్టర్.వాస సింధూజ

**సైనసైటిస్ యొక్క లక్షణాలు:** సాధారణ జలుబు,తీవ్రమైన తలనొప్పి,ముక్కు దిబ్బడ మరియు దురద,కళ్ల చుట్టూ నొప్పి
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,వాసన తెలియకపోవడం,గొంతు నొప్పి,ముక్కు నుంచి రక్తం కారడం,దవడల చుట్టూ నొప్పి,కఫం గొంతు వెనకభాగంలోకి రావడం.

**సైనసైటిస్ కు గల కారణాలు:** కాలుష్యం, జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్లు
అలెర్జీలు, పొగ, వాతావరణ కాలుష్యం డయాబెటిస్, ఊపిరితిత్తుల సిస్టిక్ ఫైబ్రోసిస్, హెచ్ఐవి, కీమోథెరపీ వంటి వైద్య పరిస్థితులు
ముక్కులో ఎముక వంకరగా ఉన్నటువంటి పరిస్థితులు చల్లని వాతావరణం, కాలుష్యం మరియు ధూమపానం

**సైనసైటిస్ యొక్క నివారణ చర్యలు:**
జీవనశైలి మరియు ఆహారపు అలవాట్లలో మార్పులు
సైనస్ క్లియర్‌గా ఉంచడం చల్లని వాతావరణం మరియు చల్లని వస్తువుల నుంచి దూరంగా ఉండడం
నాసికా రంధ్రాలను శుభ్రపరచడం ధూమపానం మానుకోవడం.

**సైనసైటిస్ చికిత్స పద్ధతులు:**
ముక్కు రంధ్రాలను శుభ్రం చేయడం నేసల్ ఎండోస్కోపీ, సీటీ స్కాన్ పరీక్షలు అవసరమైన టెస్టులు చేయించి సమస్య పెద్దది కాకుండానే చికిత్స చేయించుకోవడం
హోమియోపతీ, అలోపతీ చికిత్స పద్ధతులు
సైనసైటిస్ నివారణ కోసం హోమియోపతి ద్వారా ఎలాంటి శస్త్ర చికిత్స లేకుండా చికిత్స అందుబాటులో ఉంది అని డాక్టర్.వాస సింధూజ తెలిపారు.

# నేరాలను నియంత్రించేందుకే సోదాలు.

-నాలుగు బృందాలు..14 లాడ్జీలు తనిఖీలు.
-ఓయో రూమ్స్,లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు..



**షాద్ నగర్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** పట్టణంలో నేరాలను నియంత్రించేందుకు అతిథి గృహాలు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టినట్లు ఏసీపీ రంగస్వామి తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గాను పట్టణంలోని ఓయో రూమ్స్,లాడ్జీలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సోమవారం రాత్రి ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి సీఐ అన్నారు.ఇందులో భాగంగా నాలుగు బృందాలుగా ఏర్పడి,లాడ్జీలలో సరైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వాటిపై తగు చర్యలు జరిగిందన్నారు.మొత్తం 14 లాడ్జీలను సోదాలు చేయగా,అందులో భాగంగా నాలుగు లాడ్జీలపై కేసులు నమోదు చేసున్నట్లు ఏసీపీ మీడియా కు తెలిపారు.ఈ తనిఖీలలో ఏసీపీ తో పాటు సీఐ విజయ్ కుమార్,ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్




**హైదరాబాద్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు

-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
-సిఎస్‌కు నివేదిక ఇచ్చిన విద్యా కమిషన్



**హైదరాబాద్,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని విద్యా కమిషన్ అభిప్రాయపడింది. నాణ్యమైన భోజనం పెట్టాలని కోరింది. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వెలుగు చూసిన ఫుడ్ పాయిజన్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యా కమిషన్ సందర్శించింది. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన.. తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. సీఎస్ శాంతికుమారికి కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు నివేదిక అందించారు. నివేదికలో ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో చేయాల్సిన మార్పులపై నివేదికలో పలు సూచనలు చేసింది. 'వారం వారం బిల్లులను చెల్లించాలి. ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు అవసరమైన కాస్మోటిక్స్, ఇతరత్రా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. ఇలా సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ విధానం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించవచ్చు' అని నివేదికలో కమిషన్ పేర్కొంది.

## ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..




**న్యూఢిల్లీ, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వచ్చింది. దీంతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూసీసీ ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది. ఈ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 27ని ఉత్తరాఖండ్‌లో యూసీసీ డేగా జరుపుకోనున్నట్లు సీఎం ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 7న యూసీసీ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం పొందింది. 2024, మార్చి 11 ఆ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఓకే చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని ఈ ఏడాది జనవరిలో పూర్తిగా అమలు చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు. కాగా, పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.

# రాజకీయ నాయకులకు ఫిన్షన్ అవసరమా?
# సమాజ శ్రేయస్సు కోసం నరేష్ దండు ప్రశ్న







**హైదరాబాద్, జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజకీయ నాయకులకు పదవీ విరమణ తర్వాత పిన్షన్ అవసరమా? ఈ ప్రశ్న ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది. సామాజిక కార్యకర్త నరేష్ దండు ఈ అంశంపై తన గళాన్ని వినిపిస్తూ దేశ ప్రజలను ఆలోచనలో పడేశారు. "రాజకీయ రంగం ప్రజాసేవ కోసం. అలాంటి పరిస్థితిలో పిన్షన్ అనేది ప్రజలపై అనవసర భారంగా మారింది. ఈ దుర్వినియోగాన్ని తక్షణమే అరికట్టాలి," అని నరేష్ దండు స్పష్టం చేశారు.



**నరేష్ దండు**

**పదవీ విరమణ తర్వాత పిన్షన్ ఎందుకు?**
నరేష్ దండు వివరిస్తూ, "రాజకీయ నాయకులు ప్రజాసేవ కోసమే ఈ రంగంలోకి వచ్చారు. పదవిలో ఉన్నప్పుడు వారు ప్రజల సేవను చేస్తూ మంచి భత్యాలు పొందుతున్నారు. కానీ పదవి ముగిసిన తర్వాత పిన్షన్ రూపంలో అదనపు ప్రయోజనం అవసరం లేదని భావిస్తున్నా. ఇది ప్రజల కష్టార్జితానికి అన్యాయం," అని తెలిపారు.

**మూడు పిన్షన్లు ఒకే వ్యక్తికి: అవినీతి నిజస్వరూపం**
ఈ ప్రతిపాదనను సమర్థిస్తూ నరేష్ దండు కీలకమైన మూడు అంశాలను ప్రస్తావించారు:

1. ఎన్నికల ఖర్చు తగ్గుతుంది: పిన్షన్ రద్దు చేస్తే రాజకీయాల్లోకి నిజంగా సేవ చేసేవాళ్లు మాత్రమే వస్తారు.
2. అవినీతి తగ్గుతుంది: పదవిలో ఉన్నప్పుడు సంపాదించిన వాటిని ప్రజల కోసం వినియోగించడంపై శ్రద్ధ పెరుగుతుంది.
3. దేశానికి నిజమైన నాయకత్వం లభిస్తుంది: ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకులు ముందుకు వస్తారు.

**సుప్రీం కోర్టులో పిటిషన్:**
ఈ అంశంపై ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. 2018 మెరుగుదల చట్టం ప్రకారం, రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులుగా మాత్రమే వ్యవహరించాలే కానీ, ప్రభుత్వ ఉద్యోగుల్లా పిన్షన్ పొందడం అనవసరం. నరేష్ దండు దీన్ని ప్రస్తావిస్తూ, "రాజకీయాలు ప్రజాసేవ కోసం. ఇది ఉచిత సేవ. ఫిన్షన్ తీసిపడేస్తే, నిజమైన నాయకత్వం ప్రస్ఫుటమవుతుంది," అని తెలిపారు.

**ప్రజలకి పిలుపు:**
"ప్రియమైన భారత పౌరులారా! రాజకీయ నాయకులకు పిన్షన్ రద్దు చేయడానికి మీ గళాన్ని వినిపించండి. దేశ సంపదను కాపాడటానికి ఇది చాలా కీలకమైన అడుగు. సెంట్రల్ పే కమిషన్ మరియు సుప్రీం కోర్టుకు మీ దృష్టిని ఈ అంశంపై తీసుకెళ్లండి," అని నరేష్ దండు కోరారు.

**సమాజ శ్రేయస్సు కోసం ఈ అడుగు కీలకం**
రాజకీయ నాయకులు ప్రజాసేవ చేసే సమయంలో ఆర్థికంగా పూర్తిగా సురక్షితంగా ఉంటారు. అలాంటి పరిస్థితిలో పిన్షన్ అనే వ్యవస్థ ప్రజలపై ఆర్థిక భారంగా మారింది. ఈ వ్యవస్థను సమూలంగా రద్దు చేస్తే, నిజమైన నాయకత్వానికి అవకాశం లభించడమే కాకుండా, ప్రజాస్వామ్యానికి నూతన దిశ చూపే మార్గాలు అందుబాటులోకి వస్తాయని నరేష్ దండు ఆశాభావం వ్యక్తం చేశారు.
'రాజకీయాల్లో నిజాయితీ, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం కావాలి. ఈ మార్పు దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది," అని నరేష్ దండు వ్యాఖ్యానించారు.

## సూర్యాపేటలో మరో పరువు హత్య

**సూర్యాపేట,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రీంలో ఉదయనిధికి ఊరట

సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం



**న్యూఢిల్లీ,జనవరి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సనాతన ధర్మంపై విమర్శలకు సంబఢించిన కేసులో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన మూడు రిట్ పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఇవి ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం.. ఈ పిటిషన్లను తోసిపుచ్చింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. అనంతరం తన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశంతో చేసినవి కావని పేర్కొన్నప్పటికీ.. హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉదయనిధిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్లు డౌన్..!
## 824 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల ప్రభావంతో పాటు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్న నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 75,700.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక చివరి వరకు మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 75,925.72 గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 75,267.59 పాయింట్లకు పడిపోయింది. చివరకు 824.29 పాయింట్ల నష్టంతో 75,366.17 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ నిఫ్టీ 263.05 పాయింట్లు పతనమై.. 22,829.15 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 541 షేర్లు మాత్రమే లాభపడ్డాయి.మరో 3,399 షేర్లు పతనం కాగా.. 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా నష్టపోయాయి. లాభపడిన వాటిలో ఐసీఐసీఐ బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఎం అండ్ ఎం, హెచ్‌యూఎల్, ఎస్‌బీఐ ఉన్నాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.7 శాతం పడిపోయింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3.5 శాతం పతనమైంది. మీడియా ఇండెక్స్ 4.7 శాతం, ఐటీ ఇండెక్స్ 3.4 శాతం, ఆయిల్, గ్యాస్, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా, ఎనర్జీ 2 శాతం చొప్పున తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. మార్కెట్ల పతనంతో సోమవారం నాటికి బీఎస్‌ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.43 లక్షల కోట్లు తగ్గి.. రూ.410.08 లక్షల కోట్లకు చేరుకుంది.

## యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన జియో..
## 365 డేస్ వ్యాలిడిటీతో బెస్ట్ రీచార్జ్ ప్లాన్..!

దేశంలోనే అతిపెద్ద టెలికాం సంస్థ జియోతోపాటు ఇతర కంపెనీలను ట్రాయ్ కాలింగ్, ఎస్ఎంఎస్‌లతో కూడిన చౌక ప్లాన్ అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జియో కాలింగ్, ఎస్ఎంఎస్‌తో రెండు చౌక ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. జియో తన వెబ్‌సైట్‌లో రెండు కొత్త వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను జాబితా చేసింది. ఇందులో యూజర్లు 365 రోజుల వరకు దీర్ఘకాలిక వ్యాలిడిటీ చెల్లుబాటవుతుంది.

డేటాను ఎక్కువగా ఉపయోగించని వారికి ఈ ప్లాన్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. జియో ఈ ప్లాన్‌ను కాలింగ్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించి.. డేటా అవసరం లేని యూజర్ల కోసం పరిచయం చేసింది. జియో ఒకటి రూ.458 ప్లాన్‌లో 84 రోజుల వ్యాలిడిటీ రానుండగా.. రూ.1958 ప్లాన్‌లో 365 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఈ రెండు ప్లాన్లలో యూజర్లు చాలా ప్రయోజనాలుంటాయి.

**84 రోజుల జియో ప్లాన్**

జియో కొత్త రూ.458 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో



వస్తుంది. ఈ ప్లాన్‌లో యూజర్లు అపరిమిత కాలింగ్, వెయ్యి ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందుతారు. దాంతో పాటు జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను పొందుతారు. ఈ ప్లాన్ ప్రత్యేకంగా కాలింగ్, ఎస్ఎంఎస్‌లు ఎక్కువగా ఉపయోగించే వారిని ఉద్దేశించి మాత్రమే తీసుకువచ్చినట్లు జియో పేర్కొంది. ఈ ప్లాన్‌లో భారతదేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత కాల్స్, ఉచిత నేషనల్ రోమింగ్ సౌకర్యం ఉంటుంది.

**జియో 365 రోజుల ప్లాన్**

జియో కొత్త రూ.1958 ప్రీపెయిడ్ ప్లాన్ 365 రోజుల పాటు దీర్ఘకాలిక వ్యాలిటీతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు భారతదేశం అంతటా ఏ నెట్‌వర్క్‌లోనైనా అపరిమిత కాలింగ్ ప్రయోజనాలను పొందుతారు. 3600 ఉచిత ఎస్ఎంఎస్, ఉచిత నేషనల్ రోమింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ జియో సినిమా, జియో టీవీ వంటి యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను పొందుతారు. తద్వారా వినియోగదారులు పూర్తి వినోదాన్ని ఆస్వాదించొచ్చు.

**జియో రెండు ప్లాన్‌లను తొలగించింది**

ఇదిలా ఉండగా.. జియో ఇప్పుడు పాత రీఛార్జ్ ప్లాన్‌లను జాబితా నుంచి తొలగించింది. రూ.479, రూ.1899.. రూ.1899 ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో 24 GB డేటాను అందించనుండగా.. రూ.479 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో 6జీబీ డేటాను ఈ ప్లాన్ అందించింది.

## ఏఐ పవర్డ్ ఫీచర్లతో లావా యువ స్మార్ట్.. రూ.6000లకే లభ్యం..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో సోమవారం లావా యువ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మద్దతుతో 13-మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా సెటప్‌తో వస్తున్నదీ స్మార్ట్ ఫోన్. రూ.10 వేల లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. 60 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.75 అంగుళాల స్క్రీన్‌తో వస్తుంది. లావా యువ స్మార్ట్ ఫోన్ ఇంట్రడ్యూసరీ ధర రూ.6000గా ప్రకటించింది లావా ఇంటర్నేషనల్.ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లోనూ లభిస్తుందీ లావా యువ స్మార్ట్ ఫోన్. గ్లాసీ బ్లూ, గ్లాసీ లావెండర్, గ్లాసీ వైట్ కలర్ ఆప్షన్లలో వస్తున్న ఈ ఫోన్‌పై ఏడాది వారంటీ, ఫ్రీ సర్వీస్ ఎట్ హోం అందిస్తుంది. యూనిసోక్




9863ఏ ఒక్టోకోర్ ప్రాసెసర్, 3జీబీ ం 3జీబీ (వర్చువల్) ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ అందుబాటులో ఉంటుంది. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో 512 జీబీ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 గో వర్షన్‌పై పని చేస్తుందీ ఫోన్.

# స్పోర్ట్స్

## ముంబై జట్టుకు రోహిత్, యశస్వి, అయ్యర్ దూరం

ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీ 2024-25లో ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నారు. మేఘాలయతో గురువారం నుంచి ముంబై తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు భారత స్టార్ ఆటగాళ్లు దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శివమ్ దూబే.. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ నేపథ్యంలో ముంబై జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో సిరీస్ మొత్తానికి దూరమవ్వడంతో అతని స్థానంలో శివమ్ దూబేకు అవకాశం దక్కింది. ఇప్పటికే దూబే భారత జట్టుతో కలిసాడు. మరోవైపు బీసీసీఐ వార్షిక అవార్డుల కార్యక్రమం నేపథ్యంలోనే రోహిత్, యశస్వి, అయ్యర్‌లు ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు దూరంగా ఉంటారని తెలుస్తోంది. ఫిబ్రవరి 1న ముంబైలో ఈ కార్యక్రమం జరగనుంది. ఫిబ్రవరి




రెండో తేదీనే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ క్యాంప్ నాగ్‌పూర్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు స్టార్ ఆటగాళ్లంతా దూరంగా ఉంటారని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. 10 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ మ్యాచ్ ఆడిన రోహిత్.. తీవ్రంగా నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3, రెండో ఇన్నింగ్స్‌లో 28 పరుగులే చేసి వెనుదిరిగాడు. అయ్యర్ 11, 17 పరుగులే చేయగా.. యశస్వి జైస్వాల్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. దాంతో జమ్మూ కశ్మీర్ ముంబైపై ఘన విజయం సాధించింది. ప్రస్తుతం ముంబై 22 పాయింట్లతో ఉంది. మేఘాలయపై ఆ జట్టు గెలిస్తేనే నాకౌట్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ముంబై నాకౌట్ చేరాలంటే.. జమ్మూ కశ్మీర్ చేతిలో బరోడా ఓటమిపాలవ్వాలి. రోహిత్ శర్మ కారణంగా గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న ఆయుష్ మాత్రమే, సుయాన్ష్ షెడ్గే జట్టులోకి రానున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు.

## ఆర్‌సీబీ వల్లే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్ గెలవలేదు

### భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్ సరైన ఫ్రాంచైజీకి ఆడలేదని భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), ఢిల్లీ డేర్ డేవిల్స్‌ల కారణంగానే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్ అందుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. ఈ రెండు జట్లు డివిలియర్స్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని చెప్పాడు. ఏబీ డివిలియర్స్‌కు భారత్‌లో విపరీతమైన క్రేజ్ ఉంది. భారత అభిమానులు ఆదరించే అతి తక్కువ విదేశీ ఆటగాళ్లలో డివిలియర్స్ ఒకడు. 360 ఆటతో అభిమానుల మనసులను గెలుచుకున్న డివిలియర్స్.. ఐపీఎల్‌లో ఎన్నో విన్యాసాలు చేశాడు. ఐపీఎల్ ఆరంభంలోనే ఢిల్లీ డేర్‌డెవిల్స్(ఢిల్లీ క్యాపిటల్స్)కు ప్రాతినిథ్యం వహించిన ఏబీ డివిలియర్స్.. ఆ తర్వాత ఆర్‌సీబీకి ఆడాడు. దాదాపు 11 ఏళ్ల పాటు ఆ జట్టులోనే కొనసాగి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐపీఎల్‌లో 184 మ్యాచ్‌లు ఆడి 39.71 సగటు, 151.69 స్ట్రైక్‌రేట్‌తో 5,162 పరుగులు చేశాడు. ఇందులో 3 శతకాలతో పాటు 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ ఐపీఎల్ టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. తాజాగా ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. డివిలియర్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డివియర్స్‌ను ఆర్‌సీబీ, ఢిల్లీ సరిగ్గా వాడుకోలేదని చెప్పాడు. 'మిస్టర్ 360గా ఏబీ డివిలియర్స్‌ను సూర్యకుమార్ యాదవ్ డామినేట్ చేశాడు. మ్యాచ్ విన్నింగ్ ఇంపాక్ట్ పరంగా ఏబీడీ కంటే సూర్యనే బాగా రాణించాడు. డివిలియర్స్ అద్భుతమైన ఆటగాడు. టెస్ట్‌ల్లో అతని యావరేజ్ 50. వన్డేల్లో 53గా ఉంది. కానీ టీ20 క్రికెట్‌లో మాత్రం అతని సగటు తక్కువగా ఉంది. ఎన్నో శక్తి సామర్థ్యాలు అతనికి ఉన్నాయి. కానీ ఐపీఎల్‌లో అందుకు తగ్గట్లుగా అతన్ని ఉపయోగించుకోలేదు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఇంకా ముందు ఆడించాల్సింది. డివిలియర్స్ సరైన జట్టుకు ఆడలేదు. ఇతర జట్లకు ఆడి ఉంటే ఏబీ డివిలియర్స్ గొప్ప తనాన్ని మనం చూసేవాళ్లం.'అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.

## పాక్ పై విండీస్ సంచలన విజయం

రెండో టెస్టులో 120 పరుగుల తేడాతో విజయం 35ఏళ్లలో తొలిసారి పాక్? గడ్డపై టెస్టు విజయం పాకిస్థాన్ గడ్డపై వెస్టిండీస్ చారిత్రక విజయం సాధించింది. దాదాపు 35ఏళ్ల తర్వాత పాక్?ను వారి స్వదేశంలో టెస్టు మ్యాచ్?లో ఓడించింది. ?ముల్తాన్ వేదికగా పాకిస్థాన్?తో జరిగిన రెండో టెస్టులో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో విండీస్ గత 35ఏళ్లలో తొలిసారి పాక్? గడ్డపై టెస్టు విజయం రుచి చూసింది. దీనికంటే ముందు వెస్టిండీస్ 1990 నవంబర్‌లో ఫైసలాబాద్‌లో జరిగిన టెస్టులో పాకిస్థాన్‌పై నెగ్గింది. తర్వాత 1997, 2006లో పాక్ పర్యటనకు వెళ్లినా ఒక్క విజయం సాధించకుండానే సిరీస్ ముగించింది. మళ్లీ ఇన్నాళ్లకు పాక్ గడ్డపై గెలిచి సంచలనం సృష్టించింది. 254 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 76/4తో మూడో రోజైన సోమవారం ఆట ప్రారంభించింది. ఈ ఇన్నింగ్స్?లో పాక్ 133 పరుగులకే ఆలౌటైంది. ఓవర్?నైట్ స్కోర్?కు కేవలం 57 పరుగులే జోడించి,




చివరి 6 వికెట్లు కోల్పోయింది. బాబర్ అజామ్ (31 పరుగులు) టాప్ స్కోరర్. మహ్మద్ రిజ్వాన్ (25 పరుగులు), కమ్రాన్ గులాం (19 పరుగులు), సౌద్ షకీల్ (13 పరుగులు), సల్మాన్ ఆఘా (15 పరుగులు) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జోమెల్ వారికన్ 5, కెవిన్ సింక్లైర్ 3, గుడాకేష్ మోటీ 2 వికెట్లు దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ నెగ్గడం అద్భుతమే అని చెప్పాలి. ఎందుకంటే తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో టెయిలెండర్లు గుడాకేష్ మోటీ (55 పరుగులు), కెమర్ రోచ్ (25 పరుగులు), వారికన్ (36 పరుగులు) పోరాట పటిమ చూపించి, జట్టును ఆదుకున్నారు. దీంతో ఆ జట్టు 163 పరుగులు చేసి మళ్లీ పోటీలో నిలిచింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 244 పరుగులు చేసింది. మరోవైపు పాకిస్థాన్ వరుసగా రెండు ఇన్నింగ్స్?ల్లో 154, 133 పరుగులు చేసింది. కాగా, రెండు మ్యాచ్? సిరీస్?లో తొలి మ్యాచ్?లో పాక్ నెగ్గగా, రెండో టెస్టులో వెస్టిండీస్ విజయం సాధించింది. దీంతో సిరీస్ 1-1తో డ్రా గా ముగిసింది.